ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 324 పేజీలు - 04 వెల - 05/- ఆదివారం 4 ఆగష్టు 2024

# అటు విన్నపాలు...
# ఇటు విరాళాలు....





పార్టీ కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు.!
-గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల నుండి విముక్తి కల్పించండి.
-వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములు తిరిగి ఇప్పించండి.
-సీఎం కు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అర్జీలు ఇచ్చిన బాధితులు.
-రాజధాని, అన్నా క్యాంటీన్లకు పలువురు విరాళాలు అందజేత.
అమరావతికి గాజులు విరాళంగా ఇచ్చిన విజయవాడకు చెందిన మాణిక్యమ్మ అనే వృద్ధురాలు.

2లో

-టీడీపీ సెంట్రల్ ఆఫీసులో వేల మంది ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన సీఎం.
-మూడు గంటలకు పైగా నిలబడి వేల మంది సాధకబాధకాలు విన్న ముఖ్యమంత్రి.





## వేడెక్కిన విశాఖ తీరం..
### ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే వరిది.?

ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆగస్టు 03: మొన్నటి ఎన్నికల ఫలితాలతో నిరాశా నిస్పృహలతో..పీకల్లోతు కష్టాలలో పాతుకుపోయిన వైసీపీ కాస్త పుంజుకోవడానికి ఓ ఛాన్స్ వచ్చింది.వచ్చే ఎన్నికలలో పార్టీని బలోపేతం చేసేందుకు,మళ్లీ పోయిన ప్రతిష్ఠ రాబట్టుకోవడానికి వైఎస్ జగన్ సాయశక్తులా కృషిచేస్తున్నారు. తాము ఇంకా ప్రజలతోనే ఉన్నామని నిరూపించుకునేందుకు..అవసరమైతే ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు సైతం వెనకాడకూడదని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది.

ఇప్పుడు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రూపంలో వైసీపీకి మంచి అవకాశం వచ్చింది. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఈ నెల 30న జరగనుంది. ఆగస్టు 13న నామినేషన్ల స్వీకరణకు తుది గడువు. సెప్టెంబర్ 3న కౌంటింగ్ అదే రోజు ఫలితాల వెల్లడి ఉండనుంది. ఇప్పటికే వైఎస్ జగన్ వ్యాహాత్మకంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యన్నారాయణ పేరును ప్రకటించారు. ముందుగా మాజీ మంత్రి అమర్ నాథ్ ను అనుకున్నప్పటికీ బాగా ఆలోచించి బొత్స పేరును ఖరారు చేశారు.ఎన్టీయే కూటమి తమ అభ్యర్థి కోసం కసరత్తు ముమ్మరం చేస్తోంది. వైసీపీ అభ్యర్థి గా సీనియర్ నేత బొత్స సత్యన్నారాయణను ఈ ఎన్నికలలో ధీటుగా ఎదుర్కొనే నేత ఎవరు ? కూటమిలో అంత సత్తా ఉన్నఅభ్యర్థి ఎవరు అని తర్జనభర్జన పడుతున్నారు. **మిగతాది 2లో...**


## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్షన్ల బదిలీలకు అవకాశం.!




ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 03:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి పెన్షన్ బదిలీ కొరకు ఆప్షన్ ఇప్పుడు ఓపెన్ అయినది. పెన్షన్ బదిలీ అవసరమయ్యే పెన్షన్ దారులు ప్రస్తుతం మీరు పెన్షన్ తీసుకుంటున్నటువంటి సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లయితే పెన్షన్ బదిలీ అవుతుంది.

పెన్షన్ బదిలీలకు అవసరమయ్యేవి :
1.పెన్షన్ ఐడి
2.ఏ ప్రాంతానికి బదిలీ చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంతానికి సంబంధించి జిల్లా, మండలం, సచివాలయం పేరు అవసరం ఉంటుంది.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును జస్టిస్ బేల ఎందుకు వ్యతిరేకించారు.?



2లో

## ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత.!



2లో

## గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టం రద్దు.. త్వరలో కొత్త చట్టం..!



-సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ.
-ఆప్కాబ్ వాట్సప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభం.
రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు.

## ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు..
## జేపీ వెంచర్స్‌కు సుప్రీంలో షాక్!

ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంలో విచారణ.
-జేపీ సంస్థపై జరిమానా తొలగింపుకు నో చెప్పిన సుప్రీంకోర్టు.
శాస్త్రీయ ఆధారాలతో నివేదిక అందజేయడానికి మూడు నెలల గడువు కోరిన ఏపీ సర్కార్.

2లో



## ఏపీలో అక్టోబర్ నుంచి కొత్త లిక్కర్ పాలసీ.?



ఆంధ్ర ప్రగతి అమరావతిఆగస్టు 03:
ఆంధ్రప్రదేశ్ లో అక్టోబర్ నుంచి కొత్త లిక్కర్ పాలసీ అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది ప్రభుత్వం. నూతన మద్యం విధానం రూపకల్పనపై చంద్రబాబు సర్కార్ దృష్టి సారించింది.కొత్త విధానం రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్య యనం చేయాలని నిర్ణయించింది. 6 రాష్ట్రాల్లో అధ్యయనం కోసం అధికారులతో కూడిన 4 బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు ఉండనున్నారు.రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు 4 బృందాలు వెళ్లనున్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఎక్సైజ్ పాలసీ, మద్యం షాపులు, బార్ లు, ధరలు, మద్యం కొనుగోళ్లతో పాటు నాణ్యం, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ఈ బృందాలు అధ్యయనం చేయనున్నాయి. ట్రాక్ అండ్ ట్రేస్, డీ అడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాలపైన దృష్టి పెట్టను న్నారు. అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. ఈ నెల 12లోగా నివేదికలు సమర్పించాలని 4 అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అక్టోబర్ 1 నుంచి నూతన ఎక్సైజ్ విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అటు విన్నపాలు...ఇటు విరాళాలు....

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 03: గత వైసీపీ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసుల నుండి విముక్తి కల్పించాలని, వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములను తిరిగి తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పలువురు బాధితులు కోరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ప్రజలు, కార్యకర్తల నుండి సీఎం చంద్రబాబు వినతులు స్వీకరించారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి బాధితులు, ప్రజలు తరలివచ్చారు. పార్టీ కార్యాలయానికి సీఎం వస్తున్నారన్న సమాచారంతో సుమారు ఐదు వేల మందికిపైగా కార్యాలయానికి చేరుకున్నారు. మూడు గంటలకు పైగా ప్రజల్ని కలిసి సాధకబాధకాలు విన్న సీఎం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా, సారవకోట మండలం, బొంతు, మహాసింగి గ్రామస్తులు...తమకు చెందిన 47 ఎకరాల వ్యవసాయ భూమిని బొంతు గ్రామ వైసీపీ కార్యకర్తలు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని, తిరిగి ఆ భూములు తమకు అప్పగించాలని కోరారు. దౌర్జన్యంగా భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వైసీపీ నేత కిరణ్ అడిగిన ధరకు తమ భూమి విక్రయించనందుకు అక్రమ కేసులు పెట్టి వేధించారని అన్నమయ్య జిల్లా, చిట్వేలి మండలం, నగిరిపాడుకు చెందిన మాచినేని మోహన్ రావు సీఎంకు మొరపెట్టుకున్నారు. చిన్నపాటి దుకాణం పెట్టుకుని బట్టల వ్యాపారం చేస్తున్న తన భార్యను కూడా గతంలో పోలీసుల అండతో భయపెట్టారని అన్నారు. అక్రమ కేసుల నుండి తనకు విముక్తి కలిగించాలని కోరారు.
అమరావతి రాజధాని, అన్నా క్యాంటీన్లకు పలువురు విరాళాలు అందించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి దాతలు చెక్కులు అందించారు. కంకిపాడుకు చెందిన రైతు ఎన్.ప్రభాకర్ రావు రూ.10 లక్షలు, విజయవాడకు చెందిన జి.వీ.మాణిక్యమ్మ అనే వృద్ధురాలు తన చేతికున్న బంగారు గాజులను రాజధాని నిర్మాణం కోసం విరాళంగా అందించారు. భగవద్గీత గ్రూపు తరుపున నిర్మల అనే వృద్ధురాలు రూ.3.42 లక్షలను విరాళంగా అందించారు. చంద్రగిరి నియోజకవర్గం, పెరుమాళ్లపల్లికి చెందిన జీవన్ కుమార్ అనే దివ్యాంగుడు రూ.25 వేలు, చిత్తూరుకు చెందిన వల్లేరు వెంకటేశ్ నాయుడు లక్ష రూపాయలను రాజధానికి విరాళంగా అందించారు. విజయవాడ అయ్యప్పనగర్ కు చెందిన పర్చూరి రాజబాబయ్య, కమల కుమారి అనే వృద్ధులు అన్న క్యాంటీన్ కు రూ.2 లక్షలు విరాళంగా అందించారు. వీరందరికీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పును జస్టిస్ బేల ఎందుకు వ్యతిరేకించారు.?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 03: ఏడుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో మొన్న ఎస్ సి రిజర్వేషన్ల సబ్ క్యాటగరైజేషన్ అంటే వర్గీకరణను సమర్థిస్తూ తీర్పు ఇచ్చింది. నిజానికి ధర్మాసనంమీదున్న ఏడుగురు న్యాయమూర్తులలో ఆరుగురు మాత్రమే ఈ రిజర్వేషన్లను ఒక వర్గంలో లబ్ధి పొందలేని వెనకబడిన వారికి అనుకూలంగా వర్గీకరించవచ్చని చెప్పారు.ఏడవ న్యాయమూర్తి జస్టిస్ ఎం బేలా త్రివేది మాత్రం వర్గీకరణను వ్యతిరేకించారు. దీనిని డిస్సెంట్ తీర్పు అంటారు.
అంటే ఒక వర్గం ప్రజలను వెనకబడినారు అని ఒక వర్గంగా (హెూమోజీనస్ క్లాస్ ) గా భావించి వాళ్లకి రిజర్వేషన్లు కల్పించినపుడు మళ్లీ ఆ వర్గానికి వెనకబాటు తనాన్ని సబ్ క్యాటగరైజ్ చేయడం సమంజసం కాదంటూ ఆమె సొంతం మరొక తీర్పు నిచ్చారు. ఆమె ఇచ్చిన డిస్సెంట్ తీర్పును హైదరాబాద్ నల్సార్ మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు విశ్లేషిస్తున్నారు.

**-జస్టిస్ బేలా ఎందుకు వ్యతిరేకించారు?**

**-ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలోని ఆరుగురి తీర్పే నిలబడుతుంది.**

సుప్రీంకోర్టు న్యాయమూర్తి బేలా గారు ఎస్సీ కులాల వారి వర్గీకరణను ఎందుకు వ్యతిరేకించారు అంటే కొంచెం చర్చ చేయవలసి ఉంటుంది. సుప్రీంకోర్టు ధర్మాసనానికి ఏడుగురిని సమర్థులైన న్యాయమూర్తులను ఎంపిక చేయడం వెనుక కారణం ఏమంటే ఒక్కో అభిప్రాయం చెప్పే స్వేచ్ఛ అందరికీ ఉంటుంది. కనుక బాగు అన్నవారూ, వ్యతిరేకించినవారూ ఉంటారు. అందువల్ల మెజారిటీ సభ్యుల తీర్పును వ్యతిరేకిస్తూ సొంత తీర్పును వెలువరించినందున జస్టిస్ బేలా గారు ఏ తప్పూ చేయలేదు. ఇది రాజ్యాంగం ఆర్టికిల్ 14 ప్రకారమే జరిగింది. అంతేకాదు దీనికి మద్దతుగా ఆర్టికిల్ 15 చాలా వివరంగా ఉదాహరణలు కూడా అందిస్తుంది. ప్రతి తీర్పులో న్యాయమూర్తి రాజ్యాంగపరమైన సూక్ష్మంగా చర్చించిన అంశాలే ఉంటాయి. అందులో ఒక అంశంపైన ఈ ఆరుగురూ న్యాయమూర్తులు ఒప్పుకున్నారు.

**-ఎస్సీలంతా ఒకటే ఐనపుడు మరొక వర్గం వెనకబడిందంటూ ఎందుకు నిర్ణయించారు?**

రాజకీయాలకు అతీతంగా, విభేదాలకు అతీతంగా ఉండడం కోసమే ఆర్టికిల్ 341 కింద అత్యున్నతమైన అధికారం రాష్ట్రపతికి రాజ్యాంగం ఇచ్చింది. అయినా ఈ అధికారం ఉపయోగించాలంటే రాష్ట్రపతి ఒక నిర్ణయానికి రావాలి. హైకోర్టులో వాదోపవాదాలు ఆ తరువాత సుప్రీంకోర్టులో అటూ ఇటూ వాదాలు చర్చించిన తరువాత, ఆరుగురు న్యాయమూర్తులు ఎస్సీ కులాల వర్గీకరణం సబబని సబబని అభిప్రాయపడ్డారు.ఈ తీర్పు ఆధారంగా వర్గీ కరణ చేసే అధికారాన్ని రాష్ట్రపతి, కేంద్ర పార్లమెంట్, రాష్ట్రాలలో శాసనసభలు వాడుకునే అవకాశం ఉంది. కేసు వ్యవహారానికి వస్తే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాన్నాళ్ల కిందట ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ చేసింది. ఇపుడు సుప్రీంకోర్టు ఇలాంటి వర్గీకరణ చెల్లుతుందని చెప్పింది. అంటే రాష్ట్రపతి, చర్చించి, లోకసభ, వారితోపాటు ఆయా శాసనసభలు ఎస్సీ వారిని వర్గీకరించాలని వివరంగా చట్టాలు చేయాలి.
వెనుకబడిన వారైన ఎస్సీ కులాలన్నీ 'ఒక వర్గం' అన్నవిషయం తేల్చిన తరువాత, అందులో మరో ఎక్కువ లబ్ధి పొందని వర్గం లేదా రిజర్వేషన్ ఫలాలు దక్కని మరొక వర్గం ఎందుకనేదే ఈ తగాదా? ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో జస్టిస్ ఎం బేలా త్రివేది వర్గీకరణను వ్యతిరేకిస్తూ కారణాలు వివరించారు. షెడ్యూల్ కులాల జాబితాలో సంస్కరణలు అంటూ రిజర్వేషన్ల మౌలిక సిద్ధాంతాన్ని దెబ్బతీయడం మంచిది కాదని ఆమె చెప్పారు. షెడ్యూల్ కులాను ఒక వర్గం చూసి రిజర్వేషన్లు ప్రకటించినపుడు మళ్లీ ప్రత్యేకంగా వెనకబడిన గ్రూపులు అనే వాదం తీసుకురావడం సరైన విధానం కాదని ఆమె అన్నారు. అసలు రిజర్వేషన్లు కల్పించిందే వెనుకబడిన ఎస్సీ వర్గానికి చేయూత ఇచ్చేందుకైనప్పుడు మళ్లీ వర్గీకరణ అవసరం ఏముందని జస్టిస్ బేలా అన్నారు.

**-ఇది ఆర్టికిల్ 341 ఈవర్గీకరణ వ్యతిరేకమా?**

అసలు "షెడ్యూల్డ్" అనే మాట పేర్కొన్న అనే పేరు నుంచి వచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికిల్ 341 రాష్ట్రపతికే ఎస్సీకులాల అంతర్గత వర్గీకరణ పూర్తి అధికారం ఇచ్చింది. ఈ అధికారం ప్రధానమంత్రికి గానీ, వారి క్యాబినెట్ కు కూడా లేదు. అది రాజ్యాంగం కింద చేర్చిన ఎస్సీ కులాల ఎస్టీ తెగల ను నిర్ణయించే అధికారం కమిషన్ కు ఇచ్చారు. ఆ షెడ్యూల్ ను ఆ కమిషన్ వారే నిర్ణయిస్తారు. కమిషన్ తయారుచేసిన ఎసి కులాలజాబితాను ఆ తరువాత కేంద్రంలో లేదా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి సిఫార్సు చేసిన తరువాత షెడ్యూల్ ను రాష్ట్రపతి ఆర్డర్ ఆమోదిస్తారు. కనుకనే అది హెూమోజీనస్ సమూహం అని తేల్చారు. కనుక ఆ హెూమోజీనస్ సమూహానికి 'తూట్లు' చేయరాదు. ఆ అధికారం రాజ్యాంగంలో లేదనీ, ఆ షెడ్యూల్డ్ లో ఒక్క సమూహంగా ఉన్న వారిని రెండు లేదా అంతకు మించిన వర్గాలు (సబ్ క్యాటగరైజేషన్) చేయడం, లేదా ఒక రకం లేదా రకరకాల కులాలుగా విభజించడం, ఉపవర్గంగా, లేదా సబ్ క్లాసిఫైయింగ్ లేదా మరికొన్ని రకాలుతా కులాలు, తెగలు, వంశాలు అని షెడ్యూల్డ్ ను పంచిపెట్టడం సరికాదు అని బేలా గారు అన్నారు. అంటే ఆ సమూహాన్ని విభజించడం తగదని అది న్యాయం కాదని ఆమె అన్నారు. అంతేకాదు, అది ఏకపక్ష నిర్ణయం కాకూడదు, ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అని వర్గీకరించడం చెల్లుబాటు కాదని ఆమె అన్నారు.అయితే ఎస్సీ కులాలలో ఒక వర్గాన్ని బాగా వెనుకబడినదని గుర్తించగలగడం ఇపుడుముఖ్యం. నిజంగా ఒకే వర్గంగా వెనుకబడిన ప్రజా సమూహానికని రిజర్వేషన్ ప్రకటించినపుడు ఈ రిజర్వేషన్ ఫలాలు కొందరికే అందుతూ ఉంటే మిగిలిన వారు ఊరికే కూర్చోవడం కరెక్టా? అందుకో పోరాటం. అందుకు అందులోరాజకీయాలు చేరతాయి. కాదంటాయి, అవునంటాయి. గత ఇరవై ఏళ్ల చరిత్ర అంతా ఇదే. ఎక్కడా ఏకాభిప్రాయం రాలేదు.
ఇరవై ఏళ్ల తరువాత ఒక అంగీకారానికి సుప్రీంకోర్టు జడ్జిలు వచ్చారు. అంతకుముందు హైకోర్టులు రకరకాలుగా వర్గీకరణను వ్యతిరేకించడం జరిగింది.
జస్టిస్ బేలా గారివలెనే అంతకుముందు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు వ్యతిరేకమన్నాయి. ఈ సెక్షన్ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో రాజకీయ ప్రమేయాన్ని నిషేధిస్తుందని చెప్పారు. అయితే ఇది అవగాహనాన్ని బట్టింది ఉంటుంది.
ధర్మాసనంలో ఏడుగురు న్యాయమూర్తులు కలిసి ఓ చోట కూచుని చర్చించే అవకాశం ఉండదు. ఎవరికి వారు విడిగా తీర్పు ఇచ్చే స్వేచ్ఛ ఉంది. కనుక కొందరు వ్యతిరేకించవచ్చు. ఒక్కోసారి తీర్పు ప్రతి కూడా ముందే ఇవ్వకపోవచ్చు. అది స్వేచ్ఛకు, స్వతంత్ర్యా నికి సంబంధించిన అంశం. ఇది ఆర్టికిల్ 19(ఏ) లోని స్వేచ్ఛకు సంబంధించిన అంశం కూడా. అదే విధంగా 19(ఏ) కింద జస్టిస్ బేలా ఆలోచన సరికాదనే స్వేచ్ఛ కూడా ఈ రచయితకు ఉంది. కనుక ఈ అవగాహన ఆమె ఒప్పుకోలేదు. ఎందుకో తెలియదు. అందుకుకారణాలు కూడా చెప్పవలసిన అవసరం లేదు.షెడ్యూల్ కులాలకు ప్రత్యేక హెూదా కల్పించేందుకు రిజర్వేషన్ వ్యవస్థ ఉందని, ఇందులో ఏ విధంగా మార్పులు చేయాలన్నా రాష్ట్రపతి ద్వారానే జరగాలన్నారు. అక్కడ ఆరుగురే కాదు, అందరూ ఆ అంశాన్ని ఒప్పుకుంటున్నారు. రాజకీయ కారణాల్ని దృష్టిలో ఉంచుకుని ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించలేదని చెప్పారు. కాని ఒక కులంలో కొందరు మంది ఎక్కువ విద్యా ఉద్యోగావకాశాలను సాధంచగలిగే శక్తి ఉన్నవారు కొందరు తక్కువగా ఉన్నవారననే నిజాన్ని కాదనలేం? ఈ విషయంలో ఆరుగురు సభ్యులు ఒక అభిప్రాయానికి, మరొకరు భిన్నాభిప్రాయానికి రావడంతో 6-1 మెజారిటీతో వర్గీకరణకు అంగీకరించి సుప్రీంకోర్టు మెజారిటీ తీర్పు ఇచ్చింది. ఈ కారణంలో ఒక ప్రధానమైన అంశం లేదా కీలకమైన సూత్రం ఈ మాట. 'హెూమోజీనస్ క్లాస్' దాన్ని ఒకే గాటి కి కట్టకూడదు.
కులం, సామాజిక స్థితిగతులు, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా అందరికీ రిజర్వేషన్లు కల్పించడం కంటే ఒక కుటుంబంలో ఒక తరానికే పరిమితం చేస్తే మంచిదని మరో న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిథాల్ తెలిపారు.
ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండటం సరైందేనన్న మెజార్టీ సభ్యుల అభిప్రాయాన్ని గౌరవిస్తున్నానని మరో సభ్యుడు జస్టిస్ చంద్ర శర్మ తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల్లో ఉప కులాలను 'హెూమోజీనస్ క్లాస్' (ఒకే సమూహంగా భావించలేమని) కాదని, వారి జనాభా గణాంకాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల వంటి డేటా ఆధారంగా రాష్ట్రాలు వర్గీకరించవచ్చని జస్టిస్ చంద్రచూడ్ తన తీర్పులో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని అధికరణ 341 ప్రకారం ఎస్సీలు సజాతీయులు కాబట్టి వర్గీకరణ చేయడానికి వీలు లేదంటూ 'ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం' కేసులో 2004లో సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈ ఏడుగురు సభ్యుల ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో నేటి అసమ్మతి జడ్జి (జస్టిస్ బేల) ఆలోచన కూడా అదే నాటి జస్టిస్ చిన్నయ్య తీర్పు లాంటిదే. కనుక ఆరుగురు న్యాయమూర్తుల తీర్పు నిలబడుతుంది.

# రెడ్ బుక్ వర్సెస్ రాజారెడ్డి రాజ్యాంగం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 03: వైసీపీ నేతలను రెడ్ బుక్ నిద్రపోనివ్వడం లేదు. కలలో కూడా అదే గుర్తుకు వస్తున్నట్లు ఉంది..అందుకే రెడ్ బుక్ అంటూ ఒకటే కలవరిస్తున్నారు. అరెస్టులు తమ వరకు వస్తాయనే ఆందోళనో ఏమో కానీ, రాష్ట్రంలో రెడ్ బుక్ అమలు చేస్తున్నారంటూ జగన్ , సజ్జలతో సహా తాజాగా పేర్ని నాని గగ్గోలు పెట్టారు.ఈ క్రమంలోనే టీడీపీ శ్రేణులు వైసీపీ నేతలకు బలమైన కౌంటర్ లు ఇస్తున్నారు. ఐదేళ్లు భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచేలా రాజారెడ్డి రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలు చేయలేదా, అయినా రెడ్ బుక్ గురించి మీకేం తెలుసునని ప్రశ్నిస్తున్నారు.
ఎన్నికలకు ఏడాది ముందే ఈ రెడ్ బుక్ ప్రాచుర్యంలోకి వచ్చింది. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ.. అప్పట్లో టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్న పోలీసులు, నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లు బుక్ లో రాసుకుంటున్నామని నారా



లోకేష్ ఈ రెడ్ బుక్ ప్రస్తావన తీసుకొచ్చారు.

భారత రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న ఎవర్నీ అధికారంలోకి వచ్చాక వదలబోమని హెచ్చరించారు. ఇక, కూటమి సర్కార్ పవర్ లోకి రావడంతో అక్రమ కేసులు నమోదు చేయించిన వైసీపీ నేతలు, వారి కనుసన్నలో పని చేసిన పోలీసులు హడలిపోతున్నారు. అయితే, తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగబోదని..చట్టం ప్రకారమే నడుచుకుంటూ వెళ్తుందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో సహా నారా లోకేష్ స్పష్టం చేశారు.పార్టీ పెద్దల ప్రకటనలపై క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేసినా.. రెడ్ బుక్ అంటే రౌడీయిజం కోసం రూపొందించింది కాదు.. రాజ్యాంగాన్ని అమలు చేయాలని సూచించేది మాత్రమేనని ఎప్పుడో ప్రకటించారు. ఇప్పుడు అదే పద్ధతిని అవలంభిస్తున్నా.. వైసీపీ నేతలు మాత్రం విమర్శలు గుప్పిస్తున్నారు. రెడ్ బుక్ కూడా వైసీపీ హయాంలో అమలు చేసిన రాజారెడ్డి రాజ్యాంగం తరహాలో అమలు చేస్తే%ూ%జగన్ తో సహా ఎవరూ బయట ఉండరని.. కానీ పూర్తిగా ప్రజాస్వామ్య విలువలు, చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలని గుర్తు చేసే రెడ్ బుక్ పై ఈ ఏడుపు ఏంటి అంటూ టీడీపీ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి.

# వేడెక్కిన విశాఖ తీరం..

(మొదటి పేజీ తరువాయి)

అయితే కూటమి తరపున పోటీ చేసేందుకు చాలా మందే ఉన్నా.. బరిలో ముగ్గురు నిలిచారు. వారిలో ఎవరిని ఎంపిక చేయనున్నారో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి నిర్ణయం తీసుకోనున్నారు. ఇక తమ లీడర్లు ఎవరిని ఎంపిక చేస్తారా అని అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.విశాఖ పట్నం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడిగా ఉన్న గండి బాబ్జీ పేరు దాదాపు ఖరారు కావచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే టీడీపీ తరపున గత అసెంబ్లీ ఎన్నికలలో టిక్కెట్ ఆశించి భంగపడ్డారు గండి బాబ్జీ. ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీటు ఇస్తామని చంద్రబాబు నుంచి స్పష్టమైన హామీ తీసుకున్నట్లు సమాచారం. స్థానికంగానూ గండి బాబ్జీకి మంచి పేరు ఉంది. వైసీపీ నేత బొత్సను ధీటుగా ఎదుర్కునే సత్తా ఉన్న నేతగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఈ రేసులో కూటమి నుంచి సీతంరాజు సుధాకర్, అనకాపల్లి టీడీపీ నేత షీలా గోవింద్, మైనారిటీ నేత నజీర్, సీనియర్ నేత దాడి వీరభద్రరావులు సైతం ఎమ్మెల్సీ టిక్కెట్ ఆశించే లిస్టులో ఉన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో పదకొండు స్థానాలు భర్తీ కావలసి ఉంది. అక్కడ వైసీపీ బలమే ఎక్కువ. మొత్తానికి అక్కడ ఎనిమిది వందల నలభై ఒక్క ఓట్లు ఉన్నాయి. అందులో ఆరువందల పదిహేను ఓట్లు ఒక్క వైసీపీకే ఉన్నాయి. కాగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి సభ్యులకు అంతా కలిపి రెండు వందల పదేహేను ఓట్లు మాత్రమే ఉన్నాయి. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 12 మంది కార్పొరేటర్లు వైసీపీ కి రాజీనామా చేశారు. ఇంకా మరిన్ని వలసలు ఉండొచ్చని టీడీపీ కూలమి భావిస్తోంది. సరిగ్గా ఇలాంటి సమయంలో బొత్స లాంటి సీనియర్ నేత మాత్రమే ఇలాంటి ఒత్తిడిని తట్టుకుని నిలబడగలరని వైసీపీ వర్గాలు బావిస్తున్నాయి.వైసీపీ శ్రేణులు ఎలాగైనా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించుకుని ఇంకా తమ హవా ఏ మాత్రం తగ్గలేదని నిరూపించుకోవాలని వైసీపీ చూస్తోంది. అందుకు ఇదే సమయమని భావిస్తోంది. ఆ దిశగా తమ కార్పొరేటర్లు,జెడ్పీటీసీలు, ఎంపీటీసీలను సమాయాత్తం చేస్తోంది. అధికార కూటమి కూడా వైసీపీకి మరోసారి దెబ్బకొట్టి మరోసారి తమ సత్తా చూపాలని ప్రతిష్టాత్మకంగా ఈ ఎన్నికలను భావిస్తోంది.

# ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు.. జేపీ వెంచర్స్‌కు సుప్రీంలో షాక్!

## -ఆగస్టు 31కి విచారణ వాయిదా.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ/అమరావతి ఆగస్టు 03:
ఏపీలో ఇసుకను అక్రమంగా తవ్వేసిన కేసులో జేపీ వెంచర్స్‌కు సుప్రీంకోర్టులో బిగ్‌షాక్ తగిలింది. ఈ కేసులో నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) రూ. 18 కోట్లు విధించడంపై జేపీ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ రూ. 18 కోట్ల జరిమానా నుంచి విముక్తి కల్పించాలన్న అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీంకోర్టు నిన్న విచారణ జరిపింది. ఈ అంశంపై తాజా నివేదికలతో ఏపీ ప్రభుత్వం, కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అఫిడవిట్‌లు దాఖలు చేశాయి. ఇప్పటికే ఎనిమిది జిల్లాల్లో తనిఖీలు జరిపామని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అఫిడవిట్‌లో పేర్కొంది. తనిఖీల్లో తేలిన విషయాలన్నీ కోర్టు ముందు ఉంచామని అదనపు సొలిసిటర్ జనరల్ తెలిపారు.వరదల కారణంగా అక్రమ ఇసుక తవ్వకాల అనవాళ్లు కొట్టుకుపోయాయనీ, వాటిని తేల్చడానికి శాస్త్రీయ పద్ధతుల్లో విచారణ చేపట్టాలని భావిస్తున్నామని ఏపీ ప్రభుత్వం తెలిపింది. శాస్త్రీయ అధ్యయనానికి కొన్ని సంస్థలను సంప్రదించామని, అన్నీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించడానికి మూడు నెలల గడువు కావాలని ఏపీ ప్రభుత్వం కోరింది. ఇసుక తవ్వకాల వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన జేపీ వెంచర్స్‌ను వదిలిపెట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అక్రమ తవ్వకాలకు బాధ్యులైన ఏపీ ఎండీసీ మాజీ ఎండీ వెంకటరెడ్డిని సస్పెండ్ చేసిన విషయాన్ని ఏపీ ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. తదుపరి విచారణను ఆగస్టు 31కి వాయిదా వేసిన ధర్మాసనం.. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్లను క్షుణ్ణంగా పరిశీలించి ఏమి చేయాలన్నది ఆదేశిస్తామని తెలిపింది.

# ప్రముఖ నృత్యకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 03:
ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచిన యామినీ కృష్ణమూర్తి(84) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె.. దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. 1940లో మదనపల్లెలో జన్మించారు. యామినీకి 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. దిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి నృత్యంలో ఎంతో మందికి శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.


# గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టం రద్దు.. త్వరలో కొత్త చట్టం.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 03:
సహకార వ్యవస్థను గాడిలో పెట్టి సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాలా సేవలందిస్తామని.. అందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు శ్రీ అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వానికైనా, ప్రజలకైనా వ్యవసాయం మరియు సహకార సంఘాలు అత్యంత ప్రాధాన్యమైనవి అన్నారు. ఈ రంగాలు లేని సమాజాన్ని కూడా ఊహించలేమన్నారు. 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. భూ యజమాని అంగీకారం ఉంటేనే కార్డు ఇవ్వాలని మెలిక పెట్టడంతో, గతంలో వచ్చిన ప్రయోజనాలు కూడా అందక రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించాలని, చిట్టచివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలని, నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కూడా రైతులను చుట్టుముట్టడటంతో చేతికొచ్చిన పంట పాడవుతోందని, రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించినా రాబడి లేక అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నాడన్నారు. ఈ నేపథ్యంలో పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న నిజమైన రైతులకు రుణాలు ఇవ్వాలని, డిజిటైలేజేషన్ తో అక్రమాలకు తావులేకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రతి రైతు భూమిని వెబ్ ల్యాండ్‌లో పెట్టి గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆప్కాబ్ - డీసీసీబీ, సహకార సంఘాల ద్వారా మహిళా సంఘాలకు అధిక శాతం రుణాలను అందించాలన్నారు. అన్ని జిల్లాల్లో ఆప్కాబ్ మరియు డీసీసీబీ శాఖలను విస్తరించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే, సహకార బ్యాంకులకు మరియు సంఘాలకు రావల్సిన బకాయిలను అందజేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి శాఖల అడ్మినిస్ట్రేషన్‌లో తనకంటూ ఒక బ్రాండ్ ఉందని.. తాను సేవలందించే శాఖలకు మరింత వన్నె తీసుకురావడమే తన లక్ష్యమన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 4 ఆగస్టు 2024

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవయవ దానంపై అవగాహన సదస్సు

## -అవయవదానంపై సమాజాన్ని చైతన్య పరిచేందుకు యువత నడుం బిగించాలి.
## -జిల్లా రెవెన్యూ అధికారిణి శ్రీమతి పద్మజ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 03:

ఆగస్టు 3 జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన అవయవదానంపై అవగాహన సదస్సు మరియు అవయవదానంపై అంగీకార పత్రాల సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అధికారిణి శ్రీమతి పద్మజ గారు హాజరవ్వగా, జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్.జఫ్రుల్లా, సీనియర్ వైద్యులు మాజీ ఐఎంఏ నాయకులు డాక్టర్ గేలివి సహదేవుడు, ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు డా.వసూద, యోగ మాస్టర్ ఆనంద్ గురూజీ, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.రామలింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డిఆర్ఓ పద్మజ మాట్లాడుతూ యువత సామాజిక దృక్పథం కలిగి ఉండాలని అవయవ దానం పై సమాజాన్ని చైతన్యపరిచేందుకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వసుధ మాట్లాడుతూ నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికీ చూపు వస్తుందని అలాగే అవయవ దానం ద్వారా 8 మందికి కొత్త జీవితాలను ప్రసాదించవచ్చని, ఇటీవలి కాలంలో అవయవదానంతో పాటుగా టిష్యూ అనగా కణజాలం కూడా అవసరమైన వారికి దానం చేసి ఆదుకుంటున్నారని కావున ప్రతి ఒక్కరు కూడా తమ బంధువులలో తమ గ్రామాలలో సాధారణంగా చనిపోయినప్పుడు నేత్రదానానికి ప్రోత్సహించాలని, అలాగే బ్రెయిన్ డెడ్ అయిన వారి నుండి మాత్రమే అవయవాలను సేకరించగలమని తెలిపారు 2014 నుండి గుండె మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినప్పటి నుండి మన దేశంలో అవయ దాన అవగాహన దినోత్సవాన్ని జరుపుతున్నారని తెలిపారు

ఆనంద్ గురూజీ గారు మాట్లాడుతూ మన పురాణాలలో కూడా అవధానం గురించి స్పష్టంగా ఉన్నదని, భవిష్యత్తులో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయుష్ యోగ సేవా సమితి సంయుక్తంగా నేత్రదానంపై గ్రామ గ్రామానికి వెళ్లి అవగాహన కల్పిస్తామని ప్రతి ఒక్కరిలో చైతన్యం కలుగ చేస్తామని తెలియజేశారు

రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ అవయదానంపై చైతన్యపరచ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాలలో ఏర్పాటు చేస్తామని ఎవరైనా స్వచ్ఛందంగా నంద్యాల జిల్లాలో నేత్రదానం గాని అవయవదానం గాని చేయదలచిన వారు రెడ్ క్రాస్ సంస్థను సంప్రదించవలనని తెలియజేశారు

రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయం షాప్ no.23,
NTRకాంప్లెక్స్, శ్రీనివాస్ సెంటర్, నంద్యాల
89777505839 849695389
9618900909 9440290908

# ఒకే కుటుంబంలో నలుగురు చనిపోయిన ఘటనపై చలించిన సీఎం చంద్రబాబు.

-తల్లిదండ్రులు, తోబుట్టువులను కోల్పోయి అనాథగా మిగిలిన బాలికకు రూ.10 లక్షల సాయం ప్రకటించిన చంద్రబాబు.

-బాలిక సంరక్షణ బాధ్యత తీసుకుంటామని సీఎం ప్రకటన.

-నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలో ఘటన.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 03:

నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్థరాత్రి సమయంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్థరాత్రి మట్టి మిద్దె కూలడంతో వంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు చనిపోయారు. వర్షాలకు నాని మిద్దె కూలిపోయింది. దీంతో నిద్రలోనే గురుశేఖర్ తో పాటు భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రొద్దుటూరులో 10వ తరగతి చదువుకుంటోంది. రాత్రికి రాత్రి కుటుంబంలో తల్లిదండ్రులతో సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథ అయ్యింది. ఈ ఘటనపై సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. ప్రస్తుతం ప్రసన్న తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ(70) సంరక్షణలో ఉందని అధికారులు వివరించారు. ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు....వృద్ధురాలైన నాగమ్మకు కూడా రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు ఆ బాలికను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. చిన్న వయసులో తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ఆ బాలికకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా కూడా ప్రసన్నకు బాసటగా నిలుస్తామని సీఎం అన్నారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

# శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జునుడి సేవలో నారా భువనేశ్వరి..!

## -పరమ శివుడికి రుద్రాభిషేకం చేసిన నారా భువనేశ్వరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 03:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న నారా భువనేశ్వరికి ఆలయ ఈవో పెద్దిరాజు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అర్చకస్వాములు స్వామి అమ్మవార్ల విభూతి తిలకం భువనేశ్వరికి అందించగా, నుదిటిన తిలకధారణ చేసుకున్న భువనేశ్వరి రాజగోపురం ముందు బాగంలోని ధ్వజ స్తంభానికి నమస్కరించారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. భ్రమరాంభాదేవి అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఏఈవో హరిదాస్ స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. అర్చకులు వేదపండితులు వేదాశీర్వచనలు చేసి తీర్థప్రసాదాలనిచ్చి దీవించారు. నారా భువనేశ్వరితోపాటు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సతీమణి కూడా ఉన్నారు. మరోవైపు తన కోసం భక్తులను ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని నారా భువనేశ్వరి శ్రీశైలం పర్యటనకు ముందు అధికారులకు సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారిని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. తాను ఆలయానికి వస్తున్నట్లు ఎక్కువగా హడావిడి, హంగామా చేయవద్దంటూ భువనేశ్వరి శ్రీశైలం ఆలయ అధికారులకు తెలిపారు. అనంతరం దర్శనానికి వచ్చిన భువనేశ్వరి త్వరగా దర్శనం చేసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు ఇటీవలే సీఎం చంద్రబాబు నాయుడు కూడా శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్నారు. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణమ్మకు జలహారతి సమర్పించారు.

# నంద్యాల పట్టణంలోని మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ అందరూ సిఐటియులో చేరిక




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 03:

నంద్యాల పట్టణంలో నీ నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ అందరూ శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సిఐటియు కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి బాలయ్య అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీ, యేసు రత్నం ఏ, నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వీ, బాల వెంకట్ లు పాల్గొని మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు కనీస వేతనం అమలు చేయాలని వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని ప్రతినెల స్లిప్పులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ అలాగే మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సెక్రెటరీ కు నూతన కమిటీని ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఏ, నాగరాజు గౌరవ సలహాదారులుగా వి, బాల వెంకట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్షులుగా బాలయ్య కార్యదర్శిగా చెన్నయ్య కోశాధికారిగా నాగన్న సహాయ కోశాధికారిగా సుమలత ఉపాధ్యక్షులుగా రమేష్ బాబు సురేఖ ఆదినారాయణ హైమావతి తోపాటు 22 మందిని కమిటీ సభ్యులు గా ఏకీభవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు సమావేశానికి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాదు గురు స్వామి మద్దతు తెలిపారు ఈ ఈ జనరల్ బాడీ సమావేశంలో మెడికల్ కాలేజీ సెక్యూరిటీ గార్డ్స్ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ దాదాపు 60 మంది పాల్గొన్నారు

# శ్రీకృష్ణ కుచేల స్నేహబంధం అజరామరం

## -బాలఅకాడమీ రవీంద్ర హై స్కూల్,



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 03:

నంద్యాల పట్టణంలో సిల్వర్ ఓక్స్ బాల అకాడమీ రవీంద్ర హైస్కూల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం నాడు జరుపుకొను స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..

స్నేహానికి ఎల్లలంటూ ఏమీ లేవు ఎవరికైనా గొప్ప స్నేహితులు ఉంటే అంత మించిన ఆస్తి మరొకటి లేదని చెప్పవచ్చు పురాణ ఇతిహాసాల విషయానికొస్తే మహాభారతంలో కర్ణుడు- దుర్యోధనులు, శ్రీకృష్ణ- కుచేలులు, రామాయణంలో శ్రీరామ- సుగ్రీవుల స్నేహం నీటి తరం స్నేహితులకు ఇప్పటికీ ఆదర్శమే. మనకు ఎవరెవరు అమ్మానాన్నలకి ఉండాలో ఆ దేవుడే పై లోకంలో నిర్ణయిస్తాడని కానీ స్నేహితులను ఎంపిక చేసుకునే అవకాశం మనకు మాత్రమే ఉంటుంది. అమ్మానాన్నల తర్వాత అంతటి ఆత్మీయతను పంచే పదం స్నేహమే.... మనుషులకు స్నేహం అన్నది దేవుడు ఇచ్చిన గొప్ప వరం.

కురుక్షేత్ర యుద్ధ సమయంలో దుర్యోధనుడు రాత్రిపూట యుద్ధం చేయమని కోరుతాడు. రాత్రిపూట యుద్ధం చేయడం ధర్మం కాదు కానీ స్నేహితుడు కోరాడని చెప్పి కర్ణుడు ధర్మాన్ని లెక్క చేయలేదు అది వారిద్దరి మధ్య ఉన్న స్నేహబంధానికి చక్కని ఉదాహరణ. శ్రీకృష్ణ కుచేలులు సాందీప మహర్షి ఆశ్రమంలో విద్యాభ్యాసం చేశారు అయితే శ్రీకృష్ణుడు యాదవ వంశ రాజు కనుక తమ రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు మరోవైపు కుచేలుడు కటిక పేదరికంతో అలమటిస్తుంటాడు అయితే శ్రీ కృష్ణుడు తన స్నేహితుడైనప్పటికీ తనను ఆదరిస్తాడో లేదో అన్న సందేహం కుచేలుడి లో ఉంటుంది. ధైర్యం చేసి తన చిన్ననాటి స్నేహితుడు కృష్ణుని వద్దకు వెళ్తాడు దీంతో కుచేలుడి జీవితమే మారిపోతుంది. కటిక పేదరికం అనుభవించిన కుచేలుడు అష్టైశ్వర్యాలతో తులతూగూతారు. శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులై సీజన్ వెతకడంలో విశేష ప్రయత్నం చేసి శ్రీరాముని సహాయం చేసి తమ స్నేహాన్ని నిలబెట్టుకుంటాడు.

పురాణాల్లో ఎంతోమంది ఇలాంటి గొప్ప స్నేహితులు ఉన్నా మనకు కర్ణ దుర్యోధనులు కృష్ణకుచేలుల శ్రీరామ సుగ్రీవుల పేర్లే ఎక్కువగా వినిపిస్తాయి. ఎందుకంటే వారి స్నేహం అనన్య సామాన్యమైంది. స్నేహితుడు కోసం ఏమైనా చేసే చేయగలిగే వ్యక్తిత్వం వారిది. అందుకనే వారి స్నేహాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుంటాము ఇక మంచి స్నేహం ఎప్పటికీ ఒక వ్యక్తి వికాసానికి మార్గం చూస్తుంది మిత్రుడు తోడుగా ఉంటే ఆయుధం అవసరం లేదని ఇంతటి ధైర్యాన్ని స్నేహితులు మనకు ఇస్తారని ప్రతి వ్యక్తి జీవితంలోనూ స్నేహితుడికి ముఖ్యపాత్రగా ఉంటుంది అందుకని జీవించి ఉన్నంతకాలం మన స్నేహం చిరకాలం కొనసాగాలా చూసుకోవాలని కాబట్టి స్నేహం జిందాబాద్ అని హ్యాపీ ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా స్నేహం యొక్క గొప్పతనాన్ని కొనియాడారు.

# తల్లి పాల గొప్పతనం ప్రతి ఒక్కరికి తెలియాలి




**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 03:**


ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి వారం తల్లిపాల వారోత్సవాలుగా వరల్డ్ అలైఫ్ బ్రెస్ట్ ఫీడింగ్ ఆక్షన్ సంస్థ పర్యవేక్షణ లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని నంద్యాల జిల్లా కొత్రపోలూరు - ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం నంద్యాల జిల్లా కె బొల్లవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో సి హెచ్ ఓ ఆధ్వర్యంలో తల్లులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలా గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు గుర్తేరి ఉండాలన్నారు, తల్లి పాలు బిడ్డకు తొలి టీకా లాగా పని చేస్తుందని, పాల వల్ల శ్వాసకోస వ్యాధులు, విరోచనాలు, అస్తమా వంటి వ్యాధుల నుండి రక్షణ కలుగుతుంది అన్నారు.ప్రతి తల్లి తన బిడ్డకు క్రమం తప్పకుండ తన పాలు ఇవ్వడం వల్ల బిడ్డలు సంపూర్ణ ఆరోగ్య వంతులు గా బి ఎదుగుతారు అన్నారు. ఈ వారోత్సవాలా కార్యక్రమం లో చిన్న బిడ్డల తల్లులు, ఏ యన్ యమ్ జె. మరియమ్మ , ఆశ కార్యకర్తలు టి. అరుణ ,అంగన్వాడీ టీచర్ డి. సుశీలమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలంలో పర్యాటకుల సందడి

## కృష్ణమ్మ అందాలు వీక్షించేందుకు భారీగా రాక
## వాహనాలతో పదికిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్



శ్రీశైలం,అమరావతి ఆగస్టు 03:
శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం ఎక్కడపడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడ్డారు.




# ఫోన్లకు ఫేక్ మెసేజ్..

## ఎస్బీఐ ఖాతాదారులకు కేంద్రం హెచ్చరిక!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 03: :స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఖాతాదారులకు అలర్ట్! మీ ఎస్బీఐ ఖాతాకు రివార్డ్స్ పాయింట్స్ ఉన్నాయని, వాటిని క్లైమ్ చేసుకునేందుకు ఎస్బీఐ రివార్డ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఓ ఫేక్ మెసేజ్ తాజాగా సర్క్యూలేట్ అవుతోంది. దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది.

ఈ నకిలీ ఎస్ఎంఎస్‌లకు ఎట్టిపరిస్థితుల్లోనూ స్పందించవద్దని ఎస్బీఐ ఖాతాదారులకు సూచించింది. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దని వెల్లడించింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) హ్యాండిల్ లో ఈ హెచ్చరికను షేర్ చేసింది. అయితే, ఎస్‌బీఐ బ్యాకింగ్‌కు సంబంధించి ఫేక్ మెసేజ్‌లు సర్క్యూలేట్ కావడం ఇదే మొదటిసారి కాదు.




### ఫేక్ మెసేజ్‌లో ఏముందంటే..

"ప్రియమైన కస్టమర్, మీ ఎస్బీఐ నెట్‌బ్యాంకింగ్ రివార్డ్ పాయింట్‌ల (రూ. 9980.00) గడువు నేటితో ముగుస్తుంది! ఇప్పుడు ఎస్బీఐ రివార్డ్ యాప్ ఇన్‌స్టాల్ ద్వారా రీడీమ్ చేసుకోండి. నేరుగా మీ ఖాతాలో నగదు డిపాజిట్ అవుతుంది" అనేది ఫేక్ మెసేజ్ సారాంశం. ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది.

# లెఫ్టినెంట్ హోదాలో 'వాయనాడ్' సహాయక చర్యల్లో పాల్గొన్న





## మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్

ఆంధ్ర ప్రగతిఆగస్టు 03:
కేరళలోని వాయనాడ్ లో సంభవించిన ప్రకృతి విపత్తు అన్ని వర్గాల వారిని కదిలించింది. వాయనాడ్ లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 300 మందికి పైగా మృత్యువాతపడ్డారు. ఇప్పటికీ అక్కడ సహాయకచర్యలు కొనసాగుతున్నాయి.
కాగా, ప్రాదేశిక సైన్యం (టెరిటోరియల్ ఆర్మీ)లో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉన్న మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు.
వాయనాడ్ లోని టెరిటోరియల్ ఆర్మీ క్యాంపును సందర్శించిన మోహన్ లాల్... సహాయకచర్యలు చేపడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సైనిక దుస్తుల్లో ఉన్న ఆయన తనవంతుగా సేవలు అందించారు. మోహన్ లాల్ ఇప్పటికే వాయనాడ్ బాధితుల పునరావాసం కోసం విశ్వశాంతి ఫౌండేషన్ కు రూ.3 కోట్ల భారీ విరాళం అందించారు.


# న్యాయవాది సుబ్బరామిరెడ్డి పై దాడిని ఖండిస్తున్నాం.

## -సివిల్ పంచాయతీలో పోలీసుల జోక్యం తగదు.
## -రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రోపా జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ కోనేటి వెంకటేశ్వర్లు ఖండన.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 03:
సివిల్ పంచాయతీ విషయంలో పోలీసుల జోక్యం తగదని రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రోపా జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ కోనేటి వెంకటేశ్వర్లు అన్నారు. సీనియర్ న్యాయవాది సుబ్బరామిరెడ్డి పై సివిల్ పంచాయతీ విషయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజా రెడ్డి గారు ప్రవర్తించిన తీరును రోపా ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గం తరుపున ఖండిస్తున్నామని తెలిపారు. సివిల్ కేసు విషయంలో సిఐ శ్రీ రాజారెడ్డి గారు కాలర్ పట్టుకుని జీపులో ఎక్కించుకొని స్టేషనుకు తీసుక వెళ్లి, అమర్యాదగా ప్రవర్తించినందుకు సిఐ గారి పైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు మునుముందుకు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ గారు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. న్యాయ కోసం పోరాడే న్యాయవాదులకే అన్యాయం జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని, న్యాయ వాద రక్షణా చట్టాలను రాజస్థాన్, ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాలలో అమలు చేసిన విధంగా కఠినముగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# త్రుటిలో మూడో పతకం






## చేజార్చుకున్న మనుభాకర్

ఆంధ్ర ప్రగతి ఆగస్టు 03:
ప్యారిస్ ఒలింపిక్స్‌లో మనుబాకర్ త్రుటిలో మూడో పతకాన్ని చేజార్చుకుంది. 25 మీటర్ల పిస్టోల్ విభాగంలో ఆమె నాలుగో స్థానంలో నిలిచింది. ప్యారిస్ ఒలింపిక్స్‌లో ఆమె మహిళల విభాగంలో ఒక కాంస్యాన్ని, మిక్స్ విభాగంలో మరో కాంస్యాన్ని గెలుచుకుంది. రెండు పతకాలతో ఆమె భారత్ తిరిగిరానుంది. ఫైనల్‌లో స్టేజ్ వన్‌ను మనుభాకర్ కాస్త నెమ్మదిగా ప్రారంభించింది. ఇక్కడ సిరీస్ 1లో కేవలం 2 షాట్లను మాత్రమే కొట్టింది. ఆ తర్వాత మాత్రం మెరుగైన ప్రదర్శన చేసింది. సిరీస్ 2లో నాలుగు, సిరీస్ 3లో నాలుగు షాట్లు కొట్టి పైకి ఎగబాకింది. సిరస్ 6 వరకు అత్యుత్తమంగా షూట్ చేసిన మనుభాకర్ ఏకంగా రెండో స్థానానికి చేరుకుంది.ప్రత్యర్థి షూటర్లు కూడా మంచి ప్రదర్శన కనబరచడంతో పోటీని ఎదుర్కొంది. ఎలిమినేషన్ చివరి సిరీస్ 8లో కేవలం రెండు షాట్లను మాత్రమే కొట్టడంతో మనుభాకర్ రేసులో వెనుకబడిపోయింది. హంగేరీ అథ్లెట్ కామెలీ 3 షాట్లతో మూడో స్థానానికి చేరుకుంది. దీంతో మనుభాకర్ నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. ఫైనల్‌లో తాను భయాందోళనలకు గురయ్యానని మనుభాకర్ వెల్లడించింది. పతకం కోసం తన వంతు ప్రయత్నం చేశానని పేర్కొంది. అయితే పరిస్థితులు తనకు అనుకూలంగా కనిపించలేదన్నారు. ఒలింపిక్స్ నేపథ్యంలో సోషల్ మీడియాకు దూరంగా

# మాతృభూమికి స్వరార్చన.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 03: కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో,నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో శనివారం సబ్ జూనియర్, జూనియర్ పాఠశాల విద్యార్థులకు శాస్త్రీయ,జానపద, సాధారణ,దేశభక్తి విభాగాలలో సోలో మరియు బృంద గాన పాటల పోటీలు పోటీలు నిర్వహించారు. చిన్నారులు చక్కటి రాగయుక్త మైన గానాలాపనలతో మాతృభూమికి స్వరార్చన చేశారు. పాల్గొన్న బాలలందరూ తమ గానంతో ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సీతమ్మ ,లక్ష్మీ కల్యాణి, వ్యవహరించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ పోటీలను పర్యవేక్షించారు.
సీనియర్స్ విద్యార్థులకు జానపద, శాస్త్రీయ, సాధారణ, దేశభక్తి పాటల విభాగాలలో సోలో మరియు బృంద కేటగిరీలలో ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఉదయం 10 గంటలనుండి నిర్వహిస్తారు.